# చీకటితప్పు.

అత్తిలి రాజగోపాలరావుగారు.

"ఏమండీ! ఊళ్ళోకి 'చండీదాసు' హిందీటాకీవచ్చిందిట కలకత్తాలో వారాలతరబడిని ప్రదర్శింపబడిన గొప్పఫిల్మట తీసికెళ్ళరూ?" అంటూ ఆఫీసునుండి వచ్చీరాదే తరవాయిగా ప్రారంభించింది మాకమలం. ఎందుకే హిందీనీకు అర్థమవుతుందా ఏడుస్తుందా? అంటే వింది కాదు. చేసికొన్న పెళ్ళాం చెప్పాక వినకపోతే మరిబ్రతుకు తెరువుంటుందా యింట్లో? సినీమాకు తీసికెళ్ళడంవల్లడబ్బు దండుగతో వదులుతుందా? ఏకొద్దో నాకు హిందీరావడం ముప్పయింది. ఆనాడు అప్పనం ట్రాన్సులేటరుగిరీ లభించింది మాఆవిడ ఆజ్ఞానసారం.

భోజనం అయింది ఆరుగంటలకే. మాఆవిడ గుమ్మగా సిగచుట్టి, 'అప్టుడేటు ఫేషన్' గా మల్లెపూలు ముడిచింది. ఆషోకుచూచి సినీమా మాని, యింట్లోనే ఉండిపోదా మనిపించింది. నాకమలంమీద అనుమానించే కాదు సుమండీ! గుమ్మం కదలబోయే టప్పటికల్లా ఎదురు ఎలా తెలుస్తుందో ఈపూర్వసువాసినులకు ఎవరైనా ప్రయాణం కావడం? ఇదేం కర్మంరా అని లోపల విచారించినా, అప్పుడప్పుడు మాఆవిడదగ్గిర స్నేహితుల దగ్గర శకునాలమీద నమ్మకం ఉంచడం కన్న చాదస్తం 'ఫూలిష్ నెస్' వేరే ఉండదని కోస్తూఉండడంచేత, 'నాన్సెన్స్! పద, వెధవముండల శకునాలకు శక్తి పీశేం లింగం గాలితోటే పోయింది" అన్నాను.

సినీమా హాలు చేరేటప్పటికల్లా, దీపాలు ఆర్పేరు ట్రియల్ భాగాలు చూపెడుతున్నారు. "ఆడాళ్ళవైపు మధ్య స్తంభందగ్గర కూర్చుని కథ చెబుతారు కాదు-

ట్టుతీసికొని వెళ్లింది క

చేయక తప్పుతుందా ?

ఆవిడ నిర్దేశించిన స్థలం

క్కనుంచి మల్లెపువ్వులవాసన

కమలవచ్చి కూర్చుందికదా అని కథ

ప్రారంభించా. ఆమెఊఁగొడుతుంది. అర్థం

చోట సాంతాలు మొదలెట్టా. ఒక కథాస

ర్భంలో "కాయ్యండి! అంది వెటకారంగా. ఎంత హిందీరాకపోయినా సందర్భాన్నిబట్టి అర్థంచేసికోగలరు కాదండీ! అందులోనూ ఆడవాళ్లు ఆవలిస్తే పేగులు లెక్కపెట్టే బాపతు.

కథ రసవంతంగా నడుస్తోంది. అది సైగలూ, ఉమాదేవీ, ఏక్టుచేసినఫిల్ము. విరగబడ్డారుజనం మాకుదగ్గరగానే ఇద్దరు యువకులమధ్య కూర్చుంది ఒకనవనాగరక యువతి. ఆక్లాసులో ఆమె ప్రాంతాన్ని ఉన్నంతజనసమూహం తక్కినచోట్లలేదు. బల్లలుచాలావరకు ఖాళీగానేఉన్నాయిసుమండీ! ఉమాదేవి జాతివిభేదములేని ప్రేమ, మృదుమధురకంఠంతో, యుక్తమైన 'ఏక్షను'తో, కురిపిస్తోంటే, అందరిహృదయాలు ఒక్కపారి ఉజ్జూతలూగిపోతూయి. ఆదెబ్బతో వెర్రెక్కిపోయి సినీమాచూడ్డంమాని ఆయువతిమీద వాలాయి కళ్లునాలుగువైపులనుంచీ.

కమలంచేయి అద్దుచెక్కలమీద ఆన్చింది. చల్లగా నాచేయి ఆమెచేతిమీదికి పోనిచ్చా. లోపలికిలాక్కుంది చేయి. ఫిల్ముయథాప్రకారంగా సాగిపోతోంది కథచెప్పడం ఆపేశాను. ప్రక్కనుండి మల్లెపూలు ముడిచినతల పైకిలేచింది.

...తేరింది. మెడ
...ంచి పాచాను.
...గ్రలూ ఏమిటో
...నవు ప్రవంచానికి
...లదు.
...గాయి. దీపకాంతిలో
...ళ్ళపడింది. చూస్తే ఆముద్దు
...తి కమలంకాదు. అమాంతంగా
...పోయాను. కొంచందూరంలో కూర్చు
...మలం కోపంగాను, నేచేసినపనికి ఇంకా
...క్కడ ఉండడం అనవసరం అన్నట్టునాకేసి
చూసింది. ఆమెకు సౌంజ్ఞచేసి, మళ్ళీదీపాలు ఆర్పగానే అవతలకి జారాను చల్లగా ఇంతవరకూ నాఅదృష్టంబాగానేఉంది. ఆపిల్లతాలూకు మనుష్యులు ఎవరూ రాలేదో, లేకపోతే ఎందుకురోష్టుఅని ఊరుకొన్నారో కాని, మొత్తంమీదఎవరూ యుద్ధానికిమాత్రంరాలేదు.

ఇంటికెళ్లేవరకు కమలం నోరెత్తనేలేదు. నాకుమాత్రంఇదంతా Clam before Storm'అనిపించింది. అనుకున్నట్టుగా గుమ్మంలో అడుగుపెట్టీపెట్టడంతో లంకాకాండంఅంత గ్రంథం చేసేసింది. అప్పటికి మౌనంవహించి, 'ఏదో చీకటితప్పుపోనిద్దూఅని క్షమాపణలతో ఆమెప్రేమ త్వరలో సంపాదింపగల్గినా, ఊళ్ళోమాత్రం కొన్నాళ్ళవరకు మరి తలెత్తితేపోట్టే. శకునంఫలం ఈదెబ్బతో బాగానాటింది నామనస్సుకి.

ఆడవాళ్ళకీ మగాళ్ళకీమధ్య బల్లచెక్కలుఅడ్డుంటేనే ఇంతప్రమాదంజరుగుతే టింగురంగా అని అలంకరించుకొని, పాశ్చాత్యపద్ధతి ననుకరిస్తూ, మగాళ్ళమధ్య కూర్చునే యువతులసంగతేమనుకోవాలి?

---

# మంగమ్మమచ్చ మాసిపోయింది.

మహంకాళి శ్రీరామమూర్తిగారు.

కల్లుమంగమ్మ వయస్సు సుమారు ముప్ఫై సంవత్సరాలు. చామనచాయగాఉంటుంది. స్ఫురద్రూపి, ఆజానుబాహువ, ఎన్నిరాటుపోట్లకేనా చెక్కుచెదరని ఖడ్గంలాంటిమనిషి. ఆముఖంలో సహజమైన గాంభీర్యం, తళుకు తొణుకాడ్తూంటాయి మొత్తానికి మాంఛి పదునైనమనిషి.

ఆవేళరాత్రి పదిగంటలైంది. రైల్వేలైనుపక్కనున్న తాటితోటలోని మంగమ్మ కల్లుకొట్టు నిశ్శబ్దంగాఉంది—దీనికి కారణం, అదివరకే మంగమ్మ కష్టమర్సంతా తమపనులు ముగించేసుకొని ఎవరిదోవనువారుపోయారు. ఇంకా కష్టమర్సువస్తారేమోఅని దీపంముందరుంచుకొని నిరీక్షిస్తోంది మంగమ్మ. ఇక్కడ ఆసుందరి వర్ణనకొంచం అవశ్యకం—తలయంటి నీళ్ళుబోసుకుని నఫేసులాంటి చీరకట్టింది. రవిక అబ్బాంటు, నొసటయా గాణెకాసంత కుంకుమధరించింది. ఇటూఅటూ కదిలినప్పుడల్లా కాళ్ళఅందెలు చేతిగాజులు గలగల్లాడుతున్నాయి, మెడలో మంగళసూత్రం, ఒకపట్టెడ, దానికివేళ్ళాడదీయబడి ఒక మోహిరీ, చెవలకి ఎర్రపాళ్ళదుద్దులు, ఇవి ఆవిడ అలంకారాలు.